PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శుక్రవారం 10-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 216 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# అమెరికా- ఇరాన్ సీజ్‌ఫైర్ ..

## స్పందించిన భారత్

- అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ (జమ్మువటఅతీవ) ఒప్పందంపై భారత విదేశాంగ శాఖ సానుకూలంగా స్పందించింది. పశ్చిమాసియాలో శాంతిని కాంక్షిస్తూ భారత్ వ్యక్తం చేసిన ప్రధానాంశాలు ఇవే:
- భారత్ స్పందన - ముఖ్యాంశాలు:
- శాంతికి స్వాగతం: అమెరికా, ఇరాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించడాన్ని భారత్ మనస్ఫూర్తిగా స్వాగతించింది. ఇది ఈ ప్రాంతంలో శాశ్వత శాంతికి పునాది వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది.
- దౌత్యమే మార్గం: ఉద్రిక్తతలను తగ్గించుకోవడం, నిరంతర చర్చలు మరియు దౌత్య మార్గాల ద్వారానే ఏ సంఘర్షణకైనా పరిష్కారం లభిస్తుందని భారత్ తన పాత వైఖరిని మరోసారి స్పష్టం చేసింది.
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం: గత 40 రోజులుగా సాగుతున్న ఈ యుద్ధం వల్ల ప్రజలు ఇబ్బందులు పడటమే కాకుండా, ప్రపంచ ఇంధన సరఫరా మరియు వాణిజ్య నెట్‌వర్క్‌లు తీవ్రంగా దెబ్బతిన్నాయని భారత్ గుర్తు చేసింది.



2లో..

# ఇరాన్‌కు ఆయుధాలిచ్చే దేశాలపై 50శాతం టారిఫ్‌లు: ట్రంప్

**50% సుంకాలు: ఇరాన్‌కు ఆయుధాలు విక్రయిస్తూనే, అమెరికాకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేసే దేశాలపై 50 శాతం టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించారు.**



**మినహాయింపులు లేవు: ఈ విషయంలో ఏ దేశానికీ మినహాయింపు ఉండదని తన 'ట్రూత్ సోషల్' వేదికగా స్పష్టం చేశారు.**

ఇరాన్‌తో కాల్పుల విరమణ అనంతరం ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. టెహ్రాన్‌కు ఆయుధాలు సరఫరా చేసే దేశాలపై 50శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించారు. ఇరాన్‌కు ఆయుధాలిస్తూ తమ దేశానికి ఉత్పత్తులు ఎగుమతి చేసే దేశాలకు ఈ టారిఫ్‌లు వర్తిస్తాయన్నారు. ఇందులో ఎలాంటి మినహాయింపులు లేవంటూ ట్రూత్‌లో పోస్ట్ పెట్టారు. ఇరాన్‌లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలను ట్రంప్ ప్రయోజనకరమైన పాలనాపరమైన మార్పుగా అభివర్ణించారు. భవిష్యత్తులో ఆ దేశంతో కలిసి పనిచేస్తామన్నారు. భూగర్భ అణు కేంద్రాలపై బి-2 బాంబర్లతో చేసిన దాడుల వల్ల ఏర్పడిన అణు వ్యర్థాలను టెహ్రాన్ సహాయంతో పూర్తిగా వెలికితీసి తొలగిస్తామన్నారు. 2లో..

## అబద్ధాలతో అధికార పార్టీ.. నిద్రమత్తులో బీఆర్ఎస్ పార్టీ: కవిత



2లో

## 10 నిమిషాల్లో.. 100 ఎయిర్ స్ట్రయిక్స్..



లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీతావహ దాడులకు పాల్పడింది. 10నిమిషాల వ్యవధిలో లెబనాన్‌లోని పలు ప్రదేశాలపై 100 ఎయిర్ స్ట్రయిక్స్ చేసింది. ఈ దాడుల్లో వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. క్షతగాత్రుల హాహాకారాలతో అక్కడి పరిస్థితులు దారుణంగా మారాయి. పేజి 2లో ▶

# ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....



**ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి...**
**అవసరమైన సహకారం మేం అందిస్తాం...**
**సిఎస్ఆర్ నిధులపై పెనీల ప్రతినిధులతో .రేవంత్ రెడ్డి**

2లో

సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు.



## అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం.. డీపీఆర్ సిద్ధం

- కామన్ సెంట్రల్ సెక్రటేరియట్: కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల కోసం రూ. 1,299.08 కోట్లు కేటాయించారు.
- నివాస సముదాయాలు: కేంద్ర ఉద్యోగుల వసతి కోసం బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి రూ. 1,234.91 కోట్లు వెచ్చించనున్నారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రాజెక్టును మంజూరు చేసింది. అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి రంగం సిద్ధమైంది. రూ.2,534 కోట్లతో చేపట్టనున్న నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్‌ను కేంద్ర కేబినెట్ ఆమోదానికి సీపీడబ్ల్యూడీ పంపింది. పేజి 2లో ▶

## విమర్శలపై స్పందించడంలో ప్రజాస్వామ్య పంథాను అనుసరించాలి: పవన్

- సంయమనం: రాజకీయాల్లో ఆరోపణలు, విమర్శలు సహజమని, అయితే వాటిపై స్పందించేటప్పుడు దిగజారి ప్రవర్తించకూడదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.
- దాడి ఘటనపై స్పందన: ఒక మీడియా సంస్థపై దాడి చేయడం సరికాదని, ఎదుటివారు ఎంత రెచ్చగొట్టినా మనం వారి స్థాయికి వెళ్లకూడదని జనసేన శ్రేణులకు సూచించారు.

అమరావతి: రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు ఉంటాయని.. వాటిపై స్పందించడంలో ప్రజాస్వామ్య పంథాను అనుసరించాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఓ మీడియా ఛానల్‌పై దాడి ఘటనపై ఆయన స్పందించారు.



2లో

# మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని

వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం
నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూములపై నిందలు
హరీశ్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పుడు విమర్శలా
మండిపడ్డ మంత్రి పొంగులేటి




2లో..

## కుమార్తెతో కలిసి సాగర్ కాల్వలోకి దూకి తల్లి ఆత్మహత్య



2లో..

పల్నాడు జిల్లా మాచర్ల మండలం తాళ్లపల్లిలో విషాద ఘటన చోటుచేసుకుంది.

## ఆదిలాబాద్‌లో అతిపెద్ద ఎయిర్‌పోర్టు నిర్మాణం: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

దిల్లీ: దేశవ్యాప్తంగా ఎయిర్‌పోర్టుల ఏర్పాటుకు సంబంధించి వస్తోన్న అన్ని డిమాండ్లను పరిశీలిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డితో కలిసి రామ్మోహన్ నాయుడు సమావేశమయ్యారు. అనంతరం కిషన్‌రెడ్డితో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.



2లో..

# సంపాదకీయం

## మేల్కొన్న స్వప్నమే అమరావతి!

'ఒక రాష్ట్రానికి ఏ ప్రాంతం రాజధానిగా ఉండాలో నిర్ణయించే అధికారం ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది' అని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ 2020 ఫిబ్రవరి 5న లోక్‌సభలో తెలుగుదేశం సభ్యుడు ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 'రాజధాని నిర్ణయంలో మా పాత్ర ఏమీ లేదు' అని కేంద్ర హోంశాఖ అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లోనూ వివరించింది. సరిగ్గా ఆరేళ్ల తర్వాత చరిత్ర తనను తాను పునర్లిఖించుకున్నది. ఏ మంత్రి అయితే రాజధాని విషయంలో తమకు సంబంధం లేదని పార్లమెంటులో చెప్పారో, అదే మంత్రి (నిత్యానందరాయ్) ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి ఉంటుందని స్పష్టం చేస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లును గత గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

రాజధాని విషయంలో తమకు ఎలాంటి ప్రమేయం లేదని ఒకప్పుడు అంటీముట్టనట్లుగా వ్యవహరించిన కేంద్రం, ఇప్పుడు అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించేందుకు ఎందుకు అంగీకరించిందో అందరికీ తెలుసు. పన్నెండేళ్లుగా ఒక రాష్ట్రానికి రాజధాని అంటూ లేని దుస్థితి ఎందుకు ఏర్పడిందో కూడా అందరికీ తెలుసు. ఆంధ్రప్రదేశ్‌ను విభజిస్తూ 12 ఏళ్ల క్రితం పార్లమెంటు నిర్ణయం తీసుకున్నప్పుడు లోక్‌సభ, రాజ్యసభలో తీవ్ర గందరగోళం నెలకొన్న దృశ్యాలు ఇంకా ప్రజల మనఃఫలకం నుంచి చెరిగిపోలేదు. నాటి వాతావరణానికి పూర్తి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు దాదాపు అన్ని పార్టీలు మద్దతు పలికాయి. ఒక్క వైసీపీ సభ్యులే ఉభయసభల నుంచి వాకౌట్ చేశారు. ఎందుకంటే తమ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అవలంబించిన వైఖరి వల్లే పార్లమెంటులో అమరావతి విషయమై బిల్లు ప్రవేశపెట్టాల్సిన అగత్యం ఏర్పడిందని వారికి తెలియనిది కాదు.

2024లో జనసేన, బీజేపీలతో పొత్తు పెట్టుకుని తెలుగుదేశం పార్టీ ఎన్నికల బరిలోకి దిగినప్పుడు చాలామంది ఆశ్చర్యపోయారు. అసలు ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అవసరం ఉన్నదా అని పలువురు ప్రశ్నించారు. అయితే ఈ పొత్తు వల్ల ప్రయోజనం ఏమిటో అమరావతి బిల్లు ఆమోదం పొందిన రోజున వారికి అర్థమయ్యే ఉంటుంది. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు రెండోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత, వైసీపీ పాలనలో ఆగిపోయిన అమరావతి పనులను పునరుద్ధరించేందుకు పూనుకున్నారు. కేంద్రం సహకారంతో ఏడీబీ, ప్రపంచ బ్యాంకు రుణం సాధించారు. ఇంకా అనేక బ్యాంకులు మౌలిక సదుపాయాలకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. అయితే భవిష్యత్తులో అమరావతి రాజధానిగా కొనసాగుతుందన్న నమ్మకం ఏమిటి? అని కొందరు పారిశ్రామికవేత్తలు, వివిధ దేశాల రాయబారులు సందేహాలు వ్యక్తం చేశారు. ఆ సందేహాలను తొలగించేందుకే కేంద్రం సహాయ సహకారాలను చంద్రబాబు అర్థించారు. తెలుగుదేశం పార్టీ కీలక మిత్రపక్షంగా ఉన్న కారణంగా బీజేపీ అగ్రనేతలు ఈసారి ఆయనకు పూర్తి అండగా నిలిచారు.

అమరావతికి చట్టబద్ధత కల్పించాల్సిందిగా చంద్రబాబు గత ఏడాది ప్రధానమంత్రి నరేంద్రమోదీని స్వయంగా అభ్యర్థించిన తర్వాత కేంద్రం అనేక ప్రశ్నలు సంధించింది. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్, ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయవిభాగంతో సహా అనేక మంత్రిత్వ శాఖలకు ఒక నోట్ పంపి, వాటి అభిప్రాయాన్ని స్వీకరించింది. చివరకు అటార్నీ జనరల్‌నూ సంప్రదించింది. కొత్త రాజధానిలో ప్రజలు సుఖవంతంగా జీవించేందుకు నిర్ణయించిన ప్రాతిపదిక ఏమిటి, వ్యాపారం సులభతరం అయ్యేందుకు చేపట్టిన చర్యలు ఏమిటి, అనుసరిస్తున్న అంతర్జాతీయ ఉత్తమ ప్రమాణాలు, పద్ధతులు ఏమిటి, శాంతి భద్రతల పరిస్థితి ఏమిటి... మొదలైన అంశాలపై ఆరా తీసింది. ఎన్నో తర్జనభర్జనలు, చర్చల తర్వాతే అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. పార్లమెంటు రెండో విడత బడ్జెట్ సమావేశాలు మరో వారంరోజుల్లో ముగుస్తాయనగా ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానం చేసి పంపిస్తే వెంటనే నిర్ణయం తీసుకుంటామని ప్రధానమంత్రి కార్యాలయం ముఖ్యమంత్రి చంద్రబాబుకు సమాచారం పంపింది. రాష్ట్రంలో బీజేపీ తరఫున మంత్రిగా ఉన్న సత్యకుమార్ యాదవ్ ద్వారా ఈ సమాచారం పంపడం గమనార్హం.

మోదీ తలుచుకుంటే కానిదేముంది? అసెంబ్లీ తీర్మానం చేసిన తర్వాత ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లును రాత్రికి రాత్రి నిర్ణయించి బడ్జెట్ సమావేశాల చివరి రెండు రోజుల్లో దానికి చట్ట రూపం కల్పించారు. చంద్రబాబు లాంటి దార్శనిక నేత ఇస్తున్న కీలక మద్దతు మూలంగానే ఇవాళ పార్లమెంటులో అసాధారణ రీతిలో అమరావతికి చట్టబద్ధత లభిస్తోందని జేడీ(యూ) నేత సంజయ్‌కుమార్ ఝాతో పాటు అనేక పార్టీల నాయకులూ ప్రకటించారు. ఏమైనా ఒక రాష్ట్ర రాజధానికి, అసాధారణ రీతిలో పార్లమెంటు, రాష్ట్రపతి ఆమోదం తర్వాత భారత ప్రభుత్వ గెజిట్‌లో స్థానం లభించడం ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యసాధకత్వానికి నిదర్శనం. ఇక రాజధానిగా అమరావతి ఉండాలా లేదా అన్న అంశంపై చర్చ లేవనెత్తడం, దాన్ని రాజకీయం చేయాలని చూడడం పూర్తిగా అనవసరం. నిజానికి గతంలో చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలను వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆ తర్వాత కేసీఆర్ కొనసాగించినట్లుగా జగన్ ప్రభుత్వం కూడా కొనసాగించి ఉంటే ఇప్పుడు ఈ చర్చ ఉండేదే కాదు. రాజధాని ఎలా ఉంటుంది, వేలాది ఎకరాల్లో ఎలా నిర్మిస్తారు, ఈ నిర్మాణం ఎంతకాలంలో పూర్తవుతుంది... అన్న ప్రశ్నలపై సందేహాలు ఉండడం సహజం. ఎన్నో యుద్ధాల్లో గాయపడి తేరుకుని మళ్లీ పోరాడి గెలిచిన వ్యక్తి చంద్రబాబు. ఆయనలో ఆత్మవిశ్వాసం, అనుభవం మెండుగా ఉన్నది. తనకు దీర్ఘకాలిక దృష్టి కూడా ఉన్నదని ఆయన చాలాసార్లు రుజువు చేశారు. కనుక హ్రస్వ దృష్టితోనో, ప్రతి అడుగునూ తప్పు పట్టే ఆలోచనతోనో చంద్రబాబు నిర్ణయాలను అంచనా వేయలేం. దురదృష్టవశాత్తు మన దేశంలో ప్రతిపక్షాలు మాత్రమే కాదు, విమర్శకులు కూడా నిర్మాణాత్మక వైఖరి వీడి చాలా కాలమైంది.

1995--2004 సంవత్సరాల మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూసిన వారికి ఆయన సమర్థత పట్ల అనుమానాలు రావు. అప్పటి వరకూ ముఖ్యమంత్రులు ఉపయోగించిన భాష వేరు, ఆయన ఉపయోగించిన భాష వేరు. దేశ రాజధాని ఢిల్లీలో ఒకే రోజు మంత్రులు, వ్యాపారవేత్తలు, విదేశీ ప్రతినిధులు, ప్రపంచ బ్యాంకు అధికారులను కలుస్తూ సుడిగాలిలా ఆయన చేసిన పర్యటనలు, పవర్ పాయింట్ ప్రజంటేషన్లను ఒక విలేఖరిగా ప్రత్యక్షంగా తిలకించాను. రాళ్లు రప్పల మధ్య హైటెక్ సిటీ భవనం ప్రారంభోత్సవానికి తీసుకువెళ్లినప్పుడు, బిల్‌గేట్స్‌ను పరిచయం చేసినప్పుడు, మొబైల్స్ లేని కాలంలో ఆప్టికల్ ఫైబర్, బ్రాడ్ బ్యాండ్ గురించి ఆయన మాట్లాడినప్పుడు, డేటాను ఆయుధంగా ఉపయోగించినప్పుడు అంతా అయోమయంగా ఉండేది. చూస్తూ చూస్తూ ఉండగానే హైదరాబాద్‌లో ఒక ప్రాంతం సైబరాబాద్‌గా, ఐటీ సంస్థలు, ఐఎస్‌బీ వంటి సంస్థలతో అధునాతన భారత స్వరూపంగా మారింది. పారిశ్రామికవేత్తల కోసం రాత్రికి రాత్రి జీవోలు, 15 రోజులలోనే అనుమతులు జారీ చేసిన కాలమది. ఇటీవల నేను ఐర్లాండ్‌కు వెళ్ళినప్పుడు డబ్లిన్ డాక్ యార్డ్‌ను ఆ కాలంలోనే చంద్రబాబు సందర్శించి అక్కడి పీపీపీ నమూనాను హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో ఉపయోగించారని గుర్తుకు వచ్చింది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే ప్రపంచ బ్యాంకు ఆహ్వానం మేరకు నాటి సంస్కరణలు, నూతన ఆర్థిక విధానాల పరిభాషను నేర్చుకునేందుకు దాదాపు నెల రోజుల పాటు ఆర్థిక జర్నలిస్టుగా శిక్షణ పొందిన తర్వాత కానీ ఆ పదజాలం గురించి అవగాహన ఏర్పడలేదు. ప్రపంచ బ్యాంకుతో ఆంధ్రప్రదేశ్‌కు ప్రగాఢ అనుబంధం ఉన్న కాలమది. అప్పట్లో నేను పనిచేసిన పత్రిక మూతపడడంతో ఒక తెలుగు వెబ్‌సైట్‌ను చూసేవాడిని. ఒక రోజున హైదరాబాద్‌లో గ్రాండ్ కాకతీయ హోటల్‌లో ఆ సంస్థ తరఫున ఈ--సేవల గురించి ప్రజెంటేషన్ ఇస్తుండగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేనున్న స్టాల్‌కు వచ్చి, నన్ను చూసి ఆశ్చర్యపోయారు.

## ఆదిలాబాద్‌లో అతిపెద్ద ఎయిర్‌పోర్టు నిర్మాణం: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

మొదటిపేజీ తరువాయి

ఫీజబులిటి ఉన్న చోట ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. "మామునూరు ఎయిర్‌పోర్టుకు మరో 3 నెలల్లో శంకుస్థాపన చేయాలని భావిస్తున్నాం. ఆదిలాబాద్, కొత్తగూడెం ఎయిర్‌పోర్టు ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తున్నాం. ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు అంశంపై ఇవాళ కూడా కీలక చర్చ జరిగింది. ఆదిలాబాద్‌లో అతిపెద్ద ఎయిర్‌పోర్టు నిర్మించాలని కేంద్రం భావిస్తోంది. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు 300 ఎకరాల భూమి కూడా ఉంది. సివిల్ ఏవియేషన్‌తో కలిసి జాయింట్ వెంచర్‌కు సిద్ధంగా ఉన్నామని రక్షణ శాఖ చెప్పింది. సైన్యానికి శిక్షణతోపాటు సివిల్ ఏవియేషన్ అవసరాల కోసం వాడాలని రక్షణ శాఖ మంత్రి చెప్పారు. ఈ నెల 17న క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లాలని అధికారులు నిర్ణయించారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం 450 ఎకరాలు ఇవ్వాల్సి ఉంటుంది. భూసేకరణకు ఎలాంటి ఇబ్బంది లేదని ఆదిలాబాద్ జిల్లా నేతలు చెప్తున్నారు. ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు కావాల్సిన అన్ని అనుకూలతలు ఆదిలాబాద్‌కు ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా అంతర్గాం వద్ద ఎయిర్‌పోర్టు ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పంపించింది" అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

## 10 నిమిషాల్లో.. 100 ఎయిర్ స్ట్రయిక్స్..

మొదటిపేజీ తరువాయి

1982 తర్వాత లెబనాన్‌పై ఇదే అతిపెద్ద దాడి అని స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఈ దాడుల్లో లెబనాన్‌లో ప్రముఖ మతపెద్ద సాధిక్ అలీ నబుల్సీ మృతి చెందారు. బీరుట్ సహా పలు ప్రాంతాల్లోని హెజ్‌బొల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.

తమ దేశంపై దాడులు చేయడానికి హెజ్‌బొల్లా ఉపయోగించే కమాండ్-అండ్-కంట్రోల్ కేంద్రాలు, ఉగ్ర స్థావరాలు, ఇతర మౌలిక సదుపాయాలు ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఈ దాడులపై హెజ్‌బొల్లా నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఇరాన్‌తో అమెరికా-ఇజ్రాయెల్ చేసుకున్న కాల్పుల విరమణ (ఖూాా-×త్థుఅ ఎమ్ఘంవటఅతీవ) ఒప్పందంలో లెబనాన్ కూడా భాగమని మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఇజ్రాయెల్ లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడులు ఇలాగే కొనసాగితే అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక సీజ్‌ఫైర్ ఒప్పందంపైనా ప్రభావం పడే అవకాశం ఉంది.

## మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్, నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ భూములు అని చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకతవకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండిపడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆర్ఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు. ఇలా ప్రతి మంత్రి మీద తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మీద ఉన్న బురదను ప్రభుత్వం మీద చల్లితే..వారు శుభ్రంగా ఉంటామని భ్రమలలో బతుకుతూ అసత్యాలని నిజాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## అబద్ధాలతో అధికార పార్టీ.. నిద్రమత్తులో బిఆర్ఎస్ పార్టీ: కవిత

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: తెలంగాణ చరిత్రను మార్చే, భవిష్యత్తును తీర్చిదిద్దే పార్టీ ఈ నెల 25వ తేదీన వస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. ఆవిర్భావం రోజు అద్భుతమైన ఎజెండా ప్రకటిస్తామని చెప్పారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయంతో తెలంగాణ భవిష్యత్తును మారుస్తామని.. దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. గద్వాల నియోజకవర్గానికి చెందిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు తెలంగాణ జాగృతిలో చేరారు. కవిత వారికి కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాగృతి తరఫున ప్రశ్నిస్తాం... పోరాడతాం.. పరిష్కరిస్తామని తెలిపారు. వెలుగుమట్ల తరహాలో ప్రజల్లోనే ఉండి సమస్యలపై పోరాడతామని అన్నారు.

"బీఆర్ఎస్ పార్టీ అచేతన స్థితిలో ఉంది.. నిద్రపోతోంది. గద్వాలలో చేనేత, పత్తి రైతులకు అన్యాయం జరుగుతుంటే కూడా ప్రశ్నించడం లేదు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో ప్రజలను వంచిస్తోంది. రాష్ట్ర పాలన మొత్తం దిల్లీ నుంచే జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంగా మారింది. ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తే జోగులాంబ జిల్లాలో తెలంగాణ జాగృతికి మొదటి విజయం దక్కింది. ఎమ్మెల్యే సీట్లలో మొదట గద్వాలలోనే విజయం సాధిస్తామని విశ్వాసం ఉంది. చూస్తుంటే గద్వాల గడీ మీద ఉద్యమకారుల జెండా ఎగురుతుందని అనిపిస్తోంది" అని కవిత అన్నారు.

## ఇరాన్‌కు ఆయుధాలిచ్చే దేశాలపై 50శాతం టారిఫ్‌లు: ట్రంప్

మొదటిపేజీ తరువాయి

దాడులు జరిగిన నాటి నుంచి ఆ ప్రాంతంలో దేనినీ కదిలించలేదని.. అమెరికా 'స్పేస్ ఫోర్స్' ఉపగ్రహాల ద్వారా నిరంతరం ఆ ప్రాంతంపై నిఘా ఉంచామని తెలిపారు. ఇరాన్‌లో ఇకపై ఎలాంటి యురేనియం శుద్ధి కార్యక్రమాలు జరగబోవని తేల్చిచెప్పారు. సుంకాలు, ఆంక్షల నుంచి ఉపశమనం కల్పించే అంశంపై ప్రస్తుతం ఆ దేశంతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. కాల్పుల విరమణ ప్రతిపాదనలోని అనేక అంశాలపై ఇప్పటికే ఇరుదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరిందన్నారు

## అమెరికా- ఇరాన్ సీజ్‌ఫైర్ ..

మొదటిపేజీ తరువాయి

అమెరికా- ఇరాన్ మధ్య కాల్పుల విరమణ పై భారత్ స్పందించింది. ఈ సీజ్‌ఫైర్‌ను ఇరుదేశాలు అంగీకరించడాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొంది. ఈ నిర్ణయంతో పశ్చిమాసియాలో శాంతి నెలకొంటుందని ఆశిస్తున్నట్లు విదేశాంగ శాఖ 'ఎక్స్'లో పోస్ట్ చేసింది.'అమెరికా- ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించడాన్ని మేం స్వాగతిస్తున్నాం. ఇది పశ్చిమాసియాలో శాశ్వత శాంతికి దారితీస్తుందని ఆశిస్తున్నాం. ఉద్రిక్తతలను తగ్గించడం, నిరంతరం సంప్రదింపులు జరపడం, దౌత్యం ద్వారానే ఈ సంఘర్షణకు ముగింపు లభిస్తుందని మేము ఇంతకుముందే స్పష్టంచేశాం. ఈ యుద్ధం వల్ల ఇప్పటికే ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రపంచ ఇంధన సరఫరా, వాణిజ్య నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగింది. తాజా ఒప్పందం నేపథ్యంలో హర్మూజ్ జలసంధి మీదుగా నౌకల రవాణాకు ఏ ఆటంకం ఉండదని ఆశిస్తున్నాం' అని విదేశాంగ శాఖ పేర్కొంది. దాదాపు 40 రోజులుగా అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య భీకర పోరు కొనసాగింది. దీనికి అడ్డుకట్ట వేస్తూ.. కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. హర్మూజ్‌ను తిరిగి తెరిచేందుకు, ఈ కాల్పుల విరమణకు ఇరాన్ కూడా అంగీకారం తెలిపింది.

## విమర్శలపై స్పందించడంలో ప్రజాస్వామ్య పంథాను అనుసరించాలి: పవన్

మొదటిపేజీ తరువాయి

గతంలో జగన్ సీఎం హోదాలో పాఠశాల విద్యార్థుల సమక్షంలోనే హద్దులు దాటి, దిగజారుడు మాటలు మాట్లాడారని పవన్ గుర్తు చేశారు. భార్యను కారుతో పోల్చి మాట్లాడిన జగన్ తీరును ప్రజలు మర్చిపోలేదని పేర్కొన్నారు. అలాగే అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు సతీమణిపై వైకాపా ఎమ్మెల్యేలు అసభ్యంగా మాట్లాడితే జగన్ నవ్వుతూ ప్రోత్సహించారని గుర్తు చేశారు. అప్పట్లో జగన్ కార్యాలయాలపై, ఆయన సంస్థలపైగానీ జనసేన అభిమానులెవరూ దాడి చేయలేదన్నారు. ఎదుటివారు దిగజారి మాట్లాడినా, మనం వారి స్థాయికి దిగజారవద్దని.. ప్రజాస్వామ్య రీతిలోనే స్పందించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైకాపా నేతలు ఈ రోజుకీ దిగజారి, అభ్యంతరకర భాషలోనే మాట్లాడుతున్నారని విమర్శించారు.

## అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం.. డీపీఆర్ సిద్ధం

మొదటిపేజీ తరువాయి

కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ కోసం రూ.1,299.08 కోట్లతో ప్రాజెక్టు డీపీఆర్ తయారైంది. కేంద్ర ఉద్యోగుల నివాస సముదాయాలకు రూ. 1,234.91 కోట్లతో ప్రాజెక్టును ప్రభుత్వం రూపకల్పన చేసింది. కామన్ సెంట్రల్ సెక్రటేరియట్‌లో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు కొలువుదీరనున్నాయి. అమరావతి కేంద్రంగా పనిచేసే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం బహుళ అంతస్తుల భవనాల నిర్మించాలని నిర్ణయించింది.

కేంద్ర గృహ నిర్మాణ శాఖ ప్రతిపాదనకు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే ఆమోదం తెలిపారు. సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి సీఆర్‌డీఏ 22.53 ఎకరాలను కేటాయించింది. అందులో 5.53 ఎకరాల్లో సెక్రటేరియట్, 17 ఎకరాల్లో నివాస సముదాయం నిర్మాణం జరగనుంది. ప్రాజెక్టుపై ఎప్పటికప్పుడు అధికారులతో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సంప్రదింపులు చేశారు. మరోవైపు పదెకరాల్లో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ నిర్మిస్తామని హుడ్కో వెల్లడించింది.

## కుమార్తెతో కలిసి సాగర్ కాల్వలోకి దూకి తల్లి ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

మాచర్ల: పల్నాడు జిల్లా మాచర్ల మండలం తాళ్లపల్లిలో విషాద ఘటన చోటుచేసుకుంది. కుమార్తెతో కలిసి నాగార్జున సాగర్ కుడి కాలువలోకి దూకి ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. సమీపంలో ఉన్న వ్యవసాయ కూలీలు వెంటనే గమనించి అక్కడికి చేరుకున్నారు. పోలీసులకు సమాచారమందించారు. విజయపురి సౌత్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వారిని రక్షించే ప్రయత్నం చేసినా.. ఫలితం లేకుండా పోయింది. మృతదేహాలను వెలికి తీసి మాచర్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీరిద్దరూ స్థానికులు కాదని.. ఎక్కడి నుంచో ఇక్కడికి వచ్చి ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు.

## ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....

మొదటిపేజీ తరువాయి

సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ ఐకేపీ కేంద్రాలను పూర్తిగా వినియోగించుకోవాలి.

- ధాన్యం అమ్మకాలలో సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలి.
- రైతు సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నాం.
- గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలి.
- మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలి.
- మిల్లర్లు ఇబ్బందులు పెడితే చర్యలు తీసుకుంటాం.
- ప్రతి కొనుగోలు కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెడతాం.
- జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 09 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ధాన్యం అమ్మకాలలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే అధికారుల దృష్టి కి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి పరి ష్కరిస్తానని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం జనగామ మండలం పెంబర్తి, వడ్లకొండ, ఎర్రగొల్ల పహాడ్, అడవి కేశవపూర్ గ్రామాల్లో ఐకేపీ ధాన్యం సేకరణ కేంద్రాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పల్లా గారు మాట్లాడుతూ..



పెంబర్తి, వడ్లకొండ, ఎర్రగొల్లపహాడ్, అడవి కేశవపూర్ ప్రాంత రైతు లందరూ ఈ కేంద్రాలను పూర్తిగా వినియోగించుకోవాలి ధాన్యం అమ్మకాలలో సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలి. అవసరమైతే సివిల్ సప్లై డీఎం, కలెక్టర్‌తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.సన్న వడ్లకు ప్రభుత్వం ప్రకటించిన బోనస్ తప్పకుండా అందుతుం దని స్పష్టం చేసారు. పాత బకాయిలు లేదా ఇతర సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలి.ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రెండున్నరేళ్లుగా రైతుల సమస్యలను నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని వెల్లడించారు.గ్రామాభివృద్ధి కోసం గ్రామస్తులంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.మహిళా సంఘాలు (సమాఖ్యలు) మరింత బలోపేతం కావాలని కోరారు.మిల్లర్లు ఇబ్బందులు పెడితే కచ్చితంగా వారితో మాట్లాడి పరిష్కరి స్తానని స్పష్టం చేసారు.చెల్లింపులు ఆలస్యమైతే అధికారులతో చర్చించి త్వరగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు చేపడుతాను.జనగామ నియోజకవర్గంలోని ప్రతి కొనుగోలు కేంద్రంపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాధ్యతగా తీసుకుం టానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# మిద్దెల యాదగిరికి బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డు వచ్చిన సందర్భంగా సన్మానం

మే కార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జ్ తాళ్ల రవీందర్ రెడ్డి 9 ఏప్రిల్



ఆల్ ఇండియా ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ వారి ది బెస్ట్ ఎడ్యూకేటర్ కరెస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ మరియు రాష్ట్ర ఉత్తమ మార్గదర్శకుడు అండ్ స్కూల్ ఎక్స్ లెన్స్అవార్డులను మరియు గతంలో పలుపురస్కారాల ను అందుకున్న. సిద్ధిపేట హనుమాన్‌నగర్ లోని డి.ఎస్.ఎమ్ హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీ మిద్దెల . యాదగిరి ట్రస్మ రాష్ట్ర జాయింట్ సెక్రటరి గా సేవలు అందిస్తూ ఉన్నారు. డి.ఎస్.ఎమ్ హైస్కూల్ ను స్థాపించి గత 34 సంత్సరాల అనుభవం కలిగిన విద్యా వేత్త వారి వద్ద చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థానాలలో స్థిరపడ్డారు. అవార్డు వచ్చిన సంధర్భంగా వీరి ఆత్మయులైనటువంటి మిద్దెల. రఘువీరదాసు గారు మరియు వంకాయల . బాస్కర్ గారు ఈ రోజు గురువారం ఉదయం 10 గంటలకు సన్మానం చేయడం జరిగింది. ఈ సంధర్భంగా మిద్దెల యాదగిరి గారు చాలా సంతోషం వ్యక్తంచేశారు. ఇలాంటి సన్మానాలు ఇంకా ముందు ముందు ఎన్నో బాధ్యతలు పెంచుతా యన్నారు.బాధ్యత తో ముందుకు వెల్లి మంచి విద్యార్థులను తయారు చేస్తా అన్నారు

# సిద్దిపేటలో సంచలనం సృష్టించిన డాక్టర్ ఇంట్లో దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు.

- 9 మంది నిందితుల అరెస్ట్.
- 20 లక్షల విలువైన ఆస్తి రికవరీ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిద్దిపేట రూరల్ మరియు సి సి ఎస్ బృందాలు.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 09 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బురుగుపల్లి 'చెర్విత్రా మెడోస్'లో గత ఏప్రిల్ 4వ తేదీన ఒక డాక్టర్ ఇంట్లో జరిగిన సంచలనాత్మక దోపిడీ కేసును సిద్దిపేట పోలీసులు కేవలం 72 గంటల్లో ఛేదించారు. ఈ కేసులో నిందితులైన 9 మందిని అరెస్ట్ చేసి, వారి నుండి సుమారు 20 లక్షల రూపాయల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్, ఐపిఎస్ వెల్లడించారు.

**ఘటన వివరాలు:**

ఏప్రిల్ 4వ తేదీ రాత్రి 8:00 గంటల సమయంలో, సిద్దిపేటలోని బురుగుపల్లిలో గల డాక్టర్ నివాసంలోకి గుర్తుతెలియని దుండగులు చొరబడ్డారు. ఇంట్లోని వారిని కత్తులతో బెదిరించి, తాళ్లతో కట్టివేసి, నగదు మరియు బంగారు ఆభరణాలతో పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు సిద్దిపేట రూరల్ పోలీసులు కేసు (జతీ. చీశ్. 62/2026, ఖ/ం 331(4), 310(2), 317 (2) తీ/ష 49 దీచీూ) నమోదు చేశారు. కేసు తీవ్రతను దృష్ట్యా నిందితులను పట్టుకోవడానికి 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ (శ్రీను) బాధితుల ఇంటి వద్దే ఫిర్యాదు స్వీకరించి, అక్కడే ఖీ×= కాపీని అందజేశారు. నిరంతరంగా 72 గంటల పాటు శ్రమించి ఈ కేసును ఛేదించారు.ఈ దోపిడీకి మాస్టర్ మైండ్ బెల్లంపల్లికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి నరేంద్రుల శ్రీకాంత్ ఏ క్రాంతి (ూ1). ఇతడు రామగుండం ×ూజ లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ, విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలని ఈ ప్లాన్ వేశాడు. శ్రీకాంత్ తన స్నేహితులైన రాజేష్, శ్యామ్ మరియు చంద్రశేఖర్‌లతో కలిసి దోపిడీకి ప్లాన్ చేశాడు. ములుగు, భద్రాచలం ప్రాంతాల్లో నేర చరిత్ర కలిగిన గణేష్, ప్రేమ్ చంద్, పవన్ లను ఈ గ్యాంగ్‌లో చేర్చుకున్నాడు. ఏప్రిల్ 4న నిందితులు రెక్కీ నిర్వహించి, రాత్రి 8 గంటలకు డాక్టర్ ఇంటి ప్రహరీ గోడ దూకి లోపలికి ప్రవేశించారు. ఇద్దరు మహిళలు, ఇద్దరు పిల్లలను కత్తులతో బెదిరించి 8.6 తులాల బంగారం, 1 లక్ష నగదు, ఫోన్లను దోచుకున్నారు. అనంతరం బాధితులను చార్జింగ్ కేబుల్స్ మరియు టవల్స్‌తో కట్టివేసి పారిపోయారు.

**అరెస్ట్ అయిన నిందితుల**

1. నరేంద్రుల శ్రీకాంత్ ఏ క్రాంతి (41) - రిటైర్డ్ ఆర్మీ (మాస్టర్ మైండ్)
2. కల్లూరి గణేష్ (30) - కూలీ, ములుగు (పాత నేరస్థుడు)
3. ముత్యబోయిన ప్రేమ్ చంద్ (21) - కూలీ, ములుగు
4. బడిశె పవన్ (23) - కూలీ, ములుగు (పాత నేరస్థుడు)
5. దుగుట చంద్రశేఖర్ (44) - సింగరేణి ఉద్యోగి, గోదావరిఖని
6. మడిశెట్టి రాజేష్ (39) - డ్రైవర్, గోదావరిఖని
7. అక్కపాక శ్యామ్ (39) - రియల్ ఎస్టేట్, గోదావరిఖని



8. లాడె ప్రకాష్ (26) - రిపోర్టర్ (సొత్తు విక్రయానికి సహకరించిన వ్యక్తి)
9. మాచర్ల వినయ్ (20) - పెయింటర్, భద్రాచలం

రికవరీ చేసిన సొత్తు:

4.3 తులాల బంగారు ఆభరణాలు, ఒక బ్లూ యమహా =15 బైక్, ఒక మారుతి డిజైర్ కార్ (ు+ 09 ు 5140), వివిధ కంపెనీలకు చెందిన 10 ఫోన్లు , యాబై వేల రూపాయల నగదు. ఈ కేసును ఛేదించడంలో సమన్వయంతో పనిచేసిన ఏసీపీ ఎం. రవీందర్ రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ ఎం. శ్రీను, జజుూ ఇన్ స్పెక్టర్ రవీందర్, ఎస్సైలు తిరుపతి, రాజేష్, చంద్రమోహన్, వివేక్, సౌజన్య, శరత్ (ఫింగర్ ప్రింట్ టీం) మరియు ఇతర సిబ్బంది వీ. రాజు, సుభాష్, యాదగిరి, స్వామి, ఐటీ సెల్ బృందం రమేష్ , శ్రీకాంత్ ను పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద, కమ్యూనిటీ ఏరియాల్లో జజుఎ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డైల్ 100 కి సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్, ఐపిఎస్ కోరారు.

# 9వ అంగన్వాడి కేంద్రంలో కోడిగుడ్లు మరియు బాలామృతం పంపిణీ.

- కౌన్సిలర్ పోతిగంటి ప్రసాద్.


మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 09 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల పట్టణ కేంద్రంలో ఏడో వార్డు లో 9వ అంగన్వాడి సెంటర్ ను అంగన్వాడి చైర్ పర్సన్ కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ సెంటర్ సందర్శించి పిల్లలకు మరియు తల్లులకు గర్భిణీ స్త్రీలకు కోడిగుడ్లు పాలు బలమైన పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలను తెలిపారు. ప్రభుత్వంఅందిస్తున్నటువంటి బాలామృతము కోడిగుడ్లు అందించారు. అంగన్వాడీలను బలోపేతం చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రేణుక మరియు తల్లు లు భవాని శ్రీలత భార్గవి లావణ్య కీర్తన నవనీత ఉమా పుష్ప జక్కన్న పల్లి రాము ఆయా అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాలు ప్రభుత్వం మరో నిర్ణయం.

మే కార్తి దినపత్రిక ఏప్రిల్ 09.అక్బర్పేట్ భూంపల్లి మండల్ న్యూస్ రిపోర్టర్ బాస బాలకిషన్ .



తెలంగాణ ప్రభుత్వ విద్యా సంస్థలలో ఒకటవ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్ ప్రభుత్వం అందజేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే అలాగే అల్పాహారంతో పాటు విద్యార్థులకు పాలను కూడా అందించనున్నది పాలసరపర కోసం విజయ డైరీ కి రూపాయలు 1 20 కోట్ల ఆర్డర్ ఇచ్చింది జూన్లో స్కూళ్లకు తీర్చే నాటికి 150-ఎశ్రీ200 టెట్రా ప్యాకెట్లను అందించినందుకు సిద్ధం చేస్తుంది అయితే వారానికి మూడు రోజులు పాలు మూడు రోజులు రాగిజావను అందించనుంది అలాగే మధ్యాహ్న భోజన పథకంలో చేపల కూరను కూడా అందించాలని ఇటీవల ప్రభుత్వం నిర్ణయించింది

# రోడ్డు భద్రత మనిషి బాధ్యత

- అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాట రిలీజ్ చేసిన కవి గాయకులు పిన్నింటి రత్నం.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 09 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట జిల్లా కలెక్టర్ జిల్లా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్ మరియు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారధి ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలు అరికట్టాలని మానవ తప్పిదం వలన అనేకమంది ప్రమాదాల వలన చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ పాట రిలీజ్ చేయడం జరిగింది పల్లవి : ప్రమాదాల బారిన



పడకుండా -ప్రయాణమే మెల్లగా జేయన్నా -2అతివేగమే నిను ఆగము జేస్తది -విలువైన ప్రాణాలను తీస్తది,2జ్ఞానమున్న మనిషివిరో అన్నో రామన్నా /ప్రాణంమీదికి తెచ్చుకోకు అన్నో రాజన్న /2 (ప్రమాధాల ) చరణం 1)రోడ్డు భద్రతా పాటిస్తేన్నా తరుగున మానవ జాతి నేడురా /2 తలకు రక్షణకు హెల్మెట్ నురా ధరించితే ప్రాణాలు నిలుచురా /2 బారమని భావించక మనము బ్రతకాలోయన్న,,,,రోడ్డు భద్రత అవగాహనను కల్పించాలన్న,,2,(ప్రమాధాలు ) చరణం 2) వాహనాలను నడిపేటప్పుడు సీటు బెల్టు తప్పక పెట్టాలి /2 మితిమీరిన వేగముతో నీవు వాహనాలను నడుపొద్దన్న /2 ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను రన్నా,,,,,తెలుసుకొని పాటించాలి అన్నమాయన్న,,,2(ప్రమాధాల ) చరణం:3) మత్తు సేవించి వాహనమెక్కితే ముంచుకొచ్చు జరిమాన జైలురా /2 లైసెన్సు లేకుండా వాహనం అస్సలు నీవు నడుపొద్దన్న /2 రహదారులు రక్తపు మరకతో తడవద్దు రన్నా,,,,,విలువైన మన ప్రాణాలను కాపాడాలన్న,,,3,(ప్రమాదాలు)చరణం 4) మంచి ప్రయాణం మనిషి ప్రగతికి సంకేతమని తెలుసుకోవాలి 2 తెలంగాణ మన రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ ముందడుగు వేసే /2 రోడ్డు భద్రత నియమ వేడుక నిలిపింది అన్నా...తగిన జాగ్రత్తలు పాటించగా కదలాలేరన్న అని త్వరలోనే పాటల పుస్తకం కూడా రిలీజ్ చేసి ప్రజా చైతన్యం తెస్తానని తెలిపారు.

# మీడియా పై ఏ పార్టీ దాడి చేసినా నేను ఖండిస్తా: వెంకయ్యనాయుడు

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 09 ప్రతినిధి



మీడియా స్వేచ్ఛ, మాతృభాష ప్రాముఖ్యతపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. చిత్తూరులోని ఎన్పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల స్నాతకోత్సవంలో పాల్గొన్న ఆయన, నూతన వసతి గృహాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇటీవల మీడియా సంస్థలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఆయన స్పందిస్తూ... వార్తల్లో అసత్యాలు ఉంటే శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉంటుందని, కానీ భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని హితవు పలికారు. పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించే చర్యలను ఏ రాజకీయ పార్టీ చేసినా తాను తీవ్రంగా ఖండిస్తానని స్పష్టం చేశారు. మాతృభాషను మర్చిపోవడం అంటే అమ్మను మర్చిపోవడమేనని, జన్మనిచ్చిన తల్లిని, ఊరిని, దేశాన్ని ఎప్పుడూ గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. సోషల్ మీడియా ఊబిలో పడి సమయాన్ని వృథా చేయవద్దని, చదువుతో పాటు ఆటలకు, యోగాకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాజకీయ వారసత్వానికి తాను వ్యతిరేకినని, అయితే సేవా కార్యక్రమాలు కొనసాగించే కుటుంబాలను ప్రోత్సహిస్తానని వెల్లడించారు. ఆహారపు అలవాట్లను మార్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులు పాత్రికేయులు

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 09 వేములవాడ



ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులు పాత్రికేయులనిప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ ప్రెస్ క్లబ్ (×జీఖ) నూతన కార్యవర్గాన్ని గురువారం అయన సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సామజిక సేవలో, సాంఘిక సేవలో ముందుండి సాంఘీక దురాచారాలను రూపుమాపడం లో పాత్రికేయులది ప్రధాన పాత్ర అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా గా పాత్రికేయులు ముందుకు సాగుతున్నరన్నారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన రాపెల్లి శ్రీనివాస్ మరియు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు రేగుల దేవెందర్, గోగీకారి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు కంకణాల సాయి శరత్ బాబు, ప్రధాన కార్యదర్శి ఉల్లెందుల మల్లేశం, కోశాధికారి గడీల ప్రవీణ్, సహాయ కార్యదర్శి మదాం బాబు, కార్యవర్గ సభ్యులు తుపుకారి శ్రీనివాస్, కొక్కుల శ్రీనివాస్, సయ్యద్ హబీబ్ పాషా, గొంగల్ల రవికుమార్, పోకల ఆంజనేయులు, ఎనుగందుల నగేష్, కాజా నయిమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు పంపిణీ

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 09 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మండలానికి సంబంధించిన 10 మంది రైతులకు సబ్సిడీపై 13 లక్షల 727 రూపాయల విలువైన 10 రోటవేటర్ లు ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి గారితో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ (అమర్) రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వ్యవసాయ పనిముట్ల పై ఎటువంటి సబ్సిడీలు ఇవ్వలేదన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నామని అన్నారు. ఈ రోజు మన దుబ్బాక నియోజకవర్గానికి 54లక్షల రూపాయల వ్యవసాయ సబ్సిడీ పనిముట్లు వచ్చాయని వచ్చే ఆర్థిక సంవత్సరంలో మండలానికి 50 లక్షల రూపాయల వ్యవసాయ సబ్సిడీ పనిముట్లు వస్తాయని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ~ూా మోహన్, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మార్కెట్ వైస్ చైర్మన్ కొంగరి నర్సింలు, సర్పంచ్ లు పాగాల శోభ కొండల్ రెడ్డి, గొడుగు జయమ్మ నర్సింలు, డైరెక్టర్ లు చందా సత్తయ్య ,జిడిపల్లి స్వామి, నరసింహారెడ్డి, అన్సర్,బుచ్చ గౌడ్,నాయకులు మహిపాల్ రెడ్డి, మల్లారెడ్డి, భూపాల్ రెడ్డి, రజినీకాంత్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, భరత్,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

మేకార్తి దినపత్రిక,ఏప్రిల్ -09 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



సబ్ స్టేషన్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్థల పరిశీలన చేశారు.

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమీపంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాలను గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఎన్పీడీసీఎల్ సీఈ అశోక్ తో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, కలెక్టర్ పలు సూచనలు చేశారు. పరిశీలనలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, సిరిసిల్ల డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు కాసర్ల నాగేందర్

**- రెడ్డి ఇంటికి వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.**

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 09 జగిత్యాల



జగిత్యాల పర్యటనకు వెళ్తున్న కేటీఆర్ కరీంనగర్‌లో ఉన్న నాగేందర్ ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను కలిసి యోగ క్షేమాలు తెలుసుకున్నారు.

కేటీఆర్ గారితో పాటు ఎంపీ దామోదర్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు, మాజీ చైర్మన్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళాకు విశేష స్పందన

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 9 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 50 మంది విద్యార్థులు ఇంటర్వ్యూల హాజరు కాగా 15 మంది విద్యార్థులు వివిధ కంపెనీలకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి, కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ జె శ్రవణ్ కుమార్ లు తెలిపారు.. ఈరోజు డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో క్యూస్ కార్ప్, అపోలో హాస్పిటల్, ముత్తూట్ ఫైనాన్స్, టీం లీజ్ తదితర కంపెనీల ప్రతినిధులు మరియు మ్యాజిక్ బస్ ప్రతినిధులు రమేష్,నరేష్ పాల్గొన్నారు. వివిధ కంపెనీలకు ఎన్నికైన 15 మంది విద్యార్థులకు గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్, ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి చేతుల మీదుగా అంద చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ వై ఆంజనేయులు, పాక ధర్మపురి, వి. వాణి, డాక్టర్ ఆదివిష్ణు, డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్, సుచరణ్ శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్ తదితర అధ్యాపక అధ్యాపకేత్ర బృందం పాల్గొన్నారు

# ధరిత్రి వృక్షమయమైతేనే జీవితం ఆనందమయం.

**- ప్రకృతితో మానవ జీవితం మమేకం కావాల్సిన సమయం ఆసన్నమైంది.**
**- గ్రీన్ ఇండియా చాలెంజ్ సేవలు శ్లాఘనీయం.**
**- మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ను అభినందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.**
**- రాష్ట్రపతి భవన్ లో వృక్ష వేదం 2.0 పుస్తకం అందజేత.**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 09 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



మూల పురుషుడి ఆత్మ నుంచి ఆకాశం, ఆకాశం నుంచి వాయువు, వాయువు నుంచి అగ్ని, అగ్ని నుంచి జలం, జలం నుంచి పృథ్వి ఉద్భవించాయని తైత్తిరీయ ఉపనిషద్ ప్రవచిస్తున్నది. ఈ పంచభూతాల సృష్టే మానవ జీవితం. పంచభూతాల నుంచి ఉద్భవించిన మానవుడు తిరిగి ధరిత్రిలోనే లీనమైపోతాడు. తిరిగి పంచభూతాల ద్వారా మరో జన్మ పొందుతాడు. కాబట్టి మన జననం..జీవనం.. జీవనయానం..మరణం అన్నీ ప్రకృతి ఆధారాలైన పంచభూతాలతో ముడిపడి ఉన్నందున పర్యావరణంతో మరింత మమేకమయ్యేలా మన జీవితాలను మలుచుకోవాలి. అంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. సమస్త ధరిత్రి అంతా వృక్షమయమైనప్పుడే మనందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరుస్తుందని చెప్పారు. గురువారం రాష్ట్రపతి భవన్ లో .. రాజ్యసభ మాజీ ఎంపీ, గ్రీన్ ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకులు జోగినపల్లి సంతోష్ కుమార్ రూపొందించిన వృక్ష వేదం 2.0 పుస్తకాన్ని ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, సురేశ్ రెడ్డి, పార్థసారథి రెడ్డి, పర్యావరణ స్వచ్ఛంద సంస్థ ఇగ్నైటింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు ఎం కరుణాకర్ రెడ్డి, గ్రీన్ ఇండియా చాలెంజ్ సహ వ్యవస్థాపకుడు సంజీవుల రాఘవేంద్ర పాల్గొన్నారు.

గ్రీన్ ఇండియా సేవలు భేష్ ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ..మనిషి స్వార్థం, లాభాపేక్షలు వీడి పంచభూతాలను గౌరవిస్తూ బతికితే ఆపదలు సంభవించే కాలం మాయమై మన జీవితం అమృత కాలంతో సుభిక్షంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రకృతి సంరక్షణ కోసం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలోని గ్రీన్ ఇండియా చాలెంజ్ చేస్తున్న వినూత్న కార్యక్రమాలు స్ఫూర్తి దాయకమని ప్రశంసించారు. భూమి పచ్చగా ఉంటేనే బతుకు పచ్చగా ఉంటుందంటూ.. వేద వృక్షంలోని వ్యాఖ్యను ఆమె ఈ సందర్భంగా ఉటంకించారు. గ్రీన్ ఇండియా లాంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కేవలం 8 ఏళ్ల కాలంలోనే 19 కోట్ల మొక్కలు నాటేలా స్ఫూర్తిని నలుదిక్కులకు వ్యాపింపజేసిన సంతోష్ కుమార్ అసలైన పర్యావరణ పరిరక్షకుడని కితాబునిచ్చారు. హరితహారం స్ఫూర్తితో పర్యావరణంలో నిజమైన మార్పును తీసుకురావాలనే తపనతో జోగినపల్లి సంతోష్ కుమార్ 2018 జూలై 17న గ్రీన్ ఇండియా చాలెంజ్ ఉద్యమాన్ని ప్రారంభించారు. హరా హై తో భరా హై అనే నినాదంతో ప్రారంభమై.. పర్యావరణ రక్షణ ప్రజా బాధ్యతగా మారడంలో కీలక పాత్ర వహించింది. అయితే తెలంగాణలో కేవలం 24 శాతంగా ఉన్న పచ్చదనాన్ని 33 శాతానికి పెంచి గ్రీన్ స్టేట్ గా మార్చాలనే సంకల్పంతో 2015 జూలై 3న నాటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన తెలంగాణకు హరిత హారమే..గ్రీన్ ఇండియా చాలెంజ్ కు స్ఫూర్తిగా నిలిచింది. తొలుత హైదరాబాద్ నగరంలో ఈ కార్యక్రమం మొదలైంది. సాధారణ ప్రజలు, సినీ, రాజకీయ, క్రీడా రంగ ప్రముఖులు అందరూ గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటడంలో భాగస్వాములయ్యారు. క్రమేపి ఈ ఉద్యమం పట్టణాలు, గ్రామాలకు విస్తరించింది. దేశ, విదేశాల్లో కూడా అనేక మంది ప్రముఖులను ఆకర్షించి వారు కూడా మొక్కలు నాటేలా ప్రేరేపించింది. ఇటీవలే పశ్చిమ బంగలోని సుందర్ బన్ మడ అడవుల్లో పచ్చదనం పెరిగేలా సంతోష్ కుమార్ ఓ బాధ్యతను తలకెత్తుకున్నారు. స్థానికుల సహకారంతో 20వేల మొక్కలను పెంచే కార్యక్రమాన్ని ప్రారంభించారు. వెరసి ఈ ఎనిమిదేళ్లలో ఆయా ప్రాంతాల్లో దాదాపుగా 19.6 కోట్ల మొక్కలు నాటేలా గ్రీన్ ఇండియా చాలెంజ్ స్ఫూర్తినిచ్చింది. 2021 ఫిబ్రవరి 17న కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ నిర్వహించిన కోటి వృక్షార్చన ఈ ఉద్యమంలో ఓ మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతోష్ కుమార్ కు అభినందనలు తెలియజేయడం గమనార్హం.

# ప్రజా ప్రభుత్వంలో విద్య వైద్యానికి పెద్ద పీట

**- జూన్ నుండి ఇందిరమ్మ ఆత్మీయ బరోసా అమలు**
**- చందుర్తి మండలం కేంద్రంలో సర్వే నంబర్ 176 సర్వే చేసి నివేదికలు ఇవ్వాలి**
**- జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలి**
**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**





మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 09 చందుర్తి మండల రిపోర్టర్.

ప్రజా ప్రభుత్వంలో విద్య వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. గురువారం చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 18 లక్షల 47 వేల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించారు అనంతరం 99 మంది లబ్ధిదారులకు 32 లక్షల 45 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో ఒక వైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధి రెండు సమాంతరంగా జరుగుతున్నాయని అన్నారు.. ప్రజా పథం ఇందిరమ్మ గ్రామ సభ మల్యాల గ్రామంలో నిర్వహించి ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా 1737 కోట్లు నిధులు మంజూరు చేశారని అన్నారు.. వారి హయంలో రుద్రంగి నాగారం చెరువు, మల్రిపల్లి ప్రాజెక్ట్,చందుర్తి ప్రాజెక్ట్ ఆనాడే పూర్తి చేశాం అన్నారు... కానీ గత పది సంవత్సరాలలో వేములవాడ ప్రాంతంలో ఒక్క ప్రాజెక్ట్ కూడా పూర్తి చేయలేదని విమర్శించారు..ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో ఉన్నచోరు వద్ద ఒకే మండలంలో చందుర్తి రుద్రంగి గ్రామాల్లో రెండు జూనియర్ కళాశాలలను మంజూరు చేసినట్లు తెలిపారు..విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సర్వీసులు కళాశాలకు రామన్నపేట, సనుగుల నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం కళాశాల వరకు పొడిగించాలని విప్ ను అధ్యాపకులు కోరగా వెంటనే ఆర్టీసీ డిపో మేనేజర్ తో విప్ మాట్లాడి రామన్నపేట వరకు వచ్చే బస్సు చందుర్తి వరకు సనుగుల వేములవాడ బస్సు విద్యార్థులకు ఉపయోగపడేలా చందుర్తి ప్రభుత్వ కళాశాల వరకు పొడిగించాలని సూచించారు..గత ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసిందని తెలిపారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రతి ఒక్క విద్యార్థికి ఒకే మెనూ ఉండేలా డైట్ ప్లాన్ అమలు చేశారని అలాగే డైట్ మరియు కాస్మొటిక్ ఛార్జీలను పెంచారని తెలిపారు..రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా తో పాటు విద్యార్థులకు పోషక పదార్థాలతో కూడిన ఆహారం అందేయాలనీ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పించింది అని తెలిపారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించారని నేడు ప్రజా ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంచడం జరిగింది అన్నారు..క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటుచేసి పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్వోసిలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు.. రాష్ట్రంలో ఉచిత బస్సు ద్వారా సుమారు 10 వేల కోట్ల రూపాయల ప్రయాణాలు అయ్యాయని అన్నారు.. నూతన రేషన్ కార్డులు మంజూరు చేశాం అన్నారు..చందుర్తి మోత్కరావుపేట రోడ్డు రోడ్డు నిర్మాణం కోసం టెండర్లు పూర్తయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు..హామ్ పథకం ద్వారా వేములవాడ నుండి సిరికొండ మధ్య 100 ఫిట్ల వరకు రోడ్డు నిర్మాణానికి 160 కోట్లు మంజూరు చేయడం జరిగిందనీ తెలిపారు.. ఇది రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే కేటీఆర్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మేం తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు..నియోజకవర్గ పరిధిలోని హనుమాజీపేట నుండి అజ్మరా తండా వరకు 25 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు..దేశంలో రోల్ మోడల్ గా ఆత్మీయ బరోసా పథకం:దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలిచిందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు త్వరలో 5 లక్షల జీవిత బీమా కల్పించనున్నామని పేర్కొన్నారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు ఇస్తున్నామని వివరించారు. రూ.14, 600 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు...చందుర్తి మండలం కేంద్రంలో సర్వే నంబర్ 176 సర్వే చేసి నివేదికలు ఇవ్వాలి:భవిష్యత్తు అవసరాల కోసం మండల కేంద్రంలో 176 సర్వే నంబర్ లో మూడు రోజుల్లో సర్వే చేసి నివేదికలు ఇవ్వాలని విప్ సూచించారు.. అధికారులు శ్రద్ధతో పని చేయాలని తెలిపారు..పేద ప్రజలకు ఇచ్చిన ప్రభుత్వ భూములను ముట్టుకోవద్దు అని అన్నారు.. చందుర్తి మండలాన్ని అన్ని రంగాల అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు..

# ఉమ్మడి ఆస్తిని వారసులకు తెలియకుండా అక్రమంగా మ్యూటేషన్ చేసిండ్రు..

**- బాధితుడు లక్కిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి డిమాండ్..**



మేకార్తిదినపత్రిక ఏప్రిల్ 9 గంభీరావుపేట

గంభీరావుపేట గ్రామ పంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మ్యూటేషన్లు జరుగుతున్నాయని, దీనికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు లక్కిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో తన నివాసంలో విలేకరులతో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గంభీరావుపేటలోని ఎ.చీశీ. 1-3-27 గల ఇల్లు తండ్రి దివంగత లక్కిరెడ్డి ఎల్లారెడ్డి ఆస్తి అని అన్నారు. గతేడాది గ్రామ పంచాయతీలో వారసులందరికీ సమాచారం ఇవ్వకుండా ఎటువంటి రికార్డుల మార్పిడి చేయవద్దని రాతపూర్వక ఫిర్యాదు చేశానని తెలిపారు. ఫిర్యాదును పట్టించుకోకుండా గ్రామ పంచాయతీ ఈఓ , తన తమ్ముడి కుమారుడైన సుస్రత్ రెడ్డి పేరు మీద ఆస్తిని మ్యూటేషన్ చేశారని ఆరోపించారు. ఏ ప్రాతిపదికన మ్యూటేషన్ చేశారుఅని ఈఓను నిలదీయగా, సమాధానం చెప్పలేకపోయారని, ఆ తర్వాత తిరిగి ఆస్తిని తన తండ్రి ఎల్లారెడ్డి పేరు మీదకు మార్చినట్లు తెలిపారు. 75 ఏళ్ల వయసులో తనకు చట్టపరంగా రావాల్సిన వాటా కోసం పోరాడుతుంటే, అధికారులు ఇలా ఏకపక్షంగా వ్యవహరించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవో వినీల్ రెడ్డిని వివరణ కోరగా జగదీశ్వర్ రెడ్డి తమ్ముడి కొడుకు సుస్రత్ రెడ్డి వద్ద రిజిస్టర్డ్ 'విల్లింగ్ డీడ్' ఉందని, దాని ఆధారంగానే వారు ఆన్‌లైన్‌లో మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఫిజికల్ గా రాలేదని తెలిపారు. దరఖాస్తు సమయంలో డెత్ సర్టిఫికెట్ లేదని చెప్పడంతో, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి మ్యూటేషన్ ప్రక్రియ పూర్తి చేశామని పేర్కొన్నారు. జగదీశ్వర్ రెడ్డి ఫోన్లో సంప్రదించారని, అన్ని డాక్యుమెంట్ తీసుకు రమ్మని చెప్పామని, జగదీశ్వర్ రెడ్డి గతంలోనే దరఖాస్తు చేశాడని, అప్పుటి ఈ వో రికార్డు చేయలేదని గుర్తించామన్నారు. పాత దరఖాస్తు పెండింగ్‌లో ఉన్నందున, ప్రస్తుతం సుస్రత్ రెడ్డి పేరు మీద చేసిన మ్యూటేషన్‌ను రద్దు చేశామని స్పష్టం చేశారు. ఇది కేవలం సమాచారం తెలియక జరిగిన పొరపాటని, ప్రస్తుతం ఆస్తిని తిరిగి తండ్రి పేరు మీదకు మార్చామని అన్నారు . ఇరు వర్గాలను న్యాయస్థానంలోనే తేల్చుకోవాలని సూచించినట్లు ఈఓ తెలిపారు

# జిల్లెల్లలో ప్రైవేట్ పాఠశాలలో దారుణం

**- విద్యార్థినిని విచక్షణారహితంగా కొట్టిన ఉపాధ్యాయురాలు**

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 09 తంగళ్ళపల్లి

తంగళ్ళపల్లి మండలం జిల్లెల గ్రామంలోని క్రాసింగ్ లో ఉన్న విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న సోఫియా అనే విద్యార్థిని ఇష్టం వచ్చినట్లు చితకబాదిన ఉపాధ్యాయురాలు..విద్యార్థి శరీరంపై దద్దులు వచ్చేలా కట్టెతో విచక్షణారహితంగా కొట్టిన ఉపాధ్యాయురాలు..హోంవర్క్ నీటుగా చేయలేదు అనే కారణంతో విద్యార్థి సోఫియా పై దాడి..పాఠశాలల్లో



ఉపాధ్యాయుల చేతిలో విద్యార్థులు ముఖ్యంగా బాలికలు శారీరక దాడులకు అక్కడక్కడ గురవుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్న ఉపాధ్యాయులు తీరు మార్చుకోకపోగా మళ్లీ,మళ్లీ దాడి ఘటనలు పునరావృతం అవ్వడం చాలా బాధాకరం..కాగా ఈ పాఠశాల నిర్వాహకులు ఫీజుల విషయంలో కూడా విద్యార్థులను ఇబ్బంది పెడుతూ బయట ఎండలో నిలబెడుతున్నారనే ఆరోపణలు తల్లిదండ్రుల నుండి వెలువెత్తుతున్నాయి..ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు విచారణ చేసి పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయురాలి పై చర్యలు తీసుకోవాలని స్థానికులు,విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు..

# 10 నేటి నుండి క్రికెట్ కప్ టోర్నమెంట్ ప్రారంభం



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 09 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు ఏప్రిల్ 10 నుండి కానున్న కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ 25వ తారీకు వరకు నిర్వహించబడుతుందని. దీనికోసం ముస్తాబాద్ మండల కేంద్రంలో కేసీఆర్ కప్ టోర్నమెంట్ కు స్థలం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఎదురుగా సమ్మక్క సారలమ్మ ప్రాంగణంలో క్రికెట్ టోర్నమెంట్ ను పరిశీలించి వర్క్ చేయిస్తున్న మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో సేస్ డైరెక్టర్స్ సందుపట్ల అంజిరెడ్డి, అక్కరాజు శ్రీనివాస్, కొండ శ్రీనివాస్ గౌడ్, గూడూరు భరత్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రూ.110 కోట్లు.. ముందుకొచ్చిన కార్పొరేట్ సంస్థలు

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 09 ప్రతినిధి



కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను సక్రమంగా వినియోగించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పలు కంపెనీల ప్రతినిధులతో ఆయన బుధవారం సమావేశమయ్యారు. విద్యాభివృద్ధికి రహేజా, రాంకీ గ్రూప్లు చెరో రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు ఇచ్చేందుకు ముందుకొచ్చాయని సీఎం వెల్లడించారు. ఈ సీఎస్ఆర్ నిధుల సమన్వయానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నియమించిందని చెప్పారు. విద్య, వైద్యం, పర్యావరణం వంటి ఏ రంగంలోనైనా సంస్థలు నిధులను వెచ్చించవచ్చని స్పష్టం చేశారు.

# ఎంపీ నిధులతో బోరు మోటార్స్ ప్రారంభం

మేకార్తిదినపత్రిక ఏప్రిల్ 9 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామం లో 3 వ వార్డు లో నీటి సమస్య ఉంది అని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ శ్రీ బండి సంజయ్ అన్న గారికి తెలియజేయగానే బోర్ మోటార్ శాంక్షన్ చేయడం జరిగింది అందులో భాగంగా ఈ రోజు కొత్తపల్లి గ్రామంలో బోర్ వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ మరియు వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది వార్డ్ ప్రజలు మాట్లాడుతూ బోర్ మంజూరు చేసిన గౌరవ ఎంపీ గారికి వార్డు ప్రజలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది అలాగే మంజూరి కి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి గారికి మరియు మండల అధ్యక్షుడు కోడె రమేష్ గారికి గ్రామ బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది

# ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ పని కల్పించిన అధికారులకు సన్మానం.



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 9 గంభీరావుపేట మండలం రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామం జిల్లాలోనే అత్యధికంగా ఉపాధి హామీ హక్కుదారులకి పని కల్పిస్తున్నందుకు మండల సమావేశంలో ఎంపీడీఓ రాజేందర్. ఏపీఓ అరుణ టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు సన్మానిస్తూ గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# గుర్రం నాగరాజ్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 9 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బిజెపి సీనియర్ నాయకులు గుర్రం నాగరాజు గౌడ్ తల్లి గారి దశదినకర్మ కు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్. జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ. పత్తి స్వామిరాజ్.దేవేందర్ గౌడ్. డాక్టర్ సత్యనారాయణ. శనిగరం సర్వోత్తమ్. లింగారెడ్డి గారి రాజిరెడ్డి.బండ దేవయ్య. దేవేందర్ యాదవ్.భాస్కర్ నాయక్. పూల్య నాయక్. దేవేందర్ నాయక్. రవి నాయక్.శ్రీనివాస్ గౌడ్ నరేష్ నవీన్ దేవరాజు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# 14వ తేదీన అంబేద్కర్ జయంతి వేడుకలు

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ఐడీఓసీలో జయంతి వేడుకల పోస్టర్ల ఆవిష్కరణ**

మెకార్తి దినపత్రిక,ఏప్రిల్ -09 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించను న్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ నెల 14వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించనున్న సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జయంతి వేడుకల పోస్టర్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, హౌసింగ్ పీడీ వెంకట మాధవరావుతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీన రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించను న్నామని తెలిపారు. జయంతి వేడుకలకు వివిధ సంఘాల ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# జగిత్యాలలో కేటీఆర్ పర్యటనలో అపశృతి.. తోపులాట లో రిపోర్టర్ సాయి కాలు ఫ్యాక్చర్

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 09 జగిత్యాల



కేటీఆర్ పర్యటనలో అపశృతి.. తోపులాట లో రిపోర్టర్ సాయి కాలు ఫ్యాక్చర్...లి

కేటీఆర్ పర్యటన సందర్భంగా జీవన్ రెడ్డి నివాసం వద్ద జరిగిన భారీ జనసమ్మర్ధంలో తోపులాట జరిగింది. ఈ ఘటనలో రిపోర్టర్కు సాయి కుమార్ కాలు ఫ్యాక్చర్ ఓం శ్రీ సాయి హాస్పిటల్ తరిలించడం జరిగింది చికిత్స ప్రారంభించారు. పలువురు జర్నలిస్టులు కూడా గాయపడ్డారు.

కేటీఆర్ పర్యటన సందర్భంగా జీవన్ రెడ్డి నివాసం వద్ద జరిగిన భారీ జనసమ్మర్ధంలో తోపులాట జరిగింది. ఈ ఘటనలో రిపోర్టర్కు సాయి కుమార్ కాలు ఫ్యాక్చర్ ఓం శ్రీ సాయి హాస్పిటల్ తరిలించడం జరిగింది చికిత్స ప్రారంభించారు. పలువురు జర్నలిస్టులు కూడా గాయపడ్డారు.

# కాంగ్రెస్ కమిటీలో కొత్త నియామకాలు నేతలకు అత్యధిక అభినందనలు

మేకార్తి దినపత్రిక , ఏప్రిల్ 09 ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలో కీలక పదవులకు నియామకాలు చోటుచేసుకున్నాయి. జిల్లా ఉపాధ్యక్షులుగా కొండం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గా ఏళ్ల బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శిగా లింగంపల్లి ఎల్ల గౌడ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు వారికి పేరుపేరునా హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి వారు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.కొత్తగా బాధ్యతలు చేపట్టిన నాయకులు ప్రజలకు చేరువగా ఉండి, పార్టీ అభివృద్ధికి తమ వంతు సేవలు అందిస్తామని తెలిపారు.

# ట్రాక్టర్ ప్రమాదంలో యువకుడు మృతి





మేకార్తి దినపత్రికఏప్రిల్ 9 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేటకు గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని మద్దుల ఎల్లారెడ్డి కుమారుడు మద్దుల మనోజ్ రెడ్డి మృతి డ్రైవర్ నితిన్ కి గాయాలు వివరాలకు వెళితే నాగంపేట గ్రామానికి చెందిన మనోజ్ ట్రాక్టర్ డ్రైవర్ కలిసి ట్రాక్టర్ ను సర్వీసింగ్ కోసం సిరిసిల్లకు వచ్చి వెళుతుండగా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకోగాఒకరుమృతి,మరొకరికిగాయాలుపొలల్లోకిదూసుకెళ్లిన ట్రాక్టర్ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జగిత్యాలలో జీవన్‌రెడ్డితో కేటీఆర్ భేటీ

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 09 జగిత్యాల



ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. జగిత్యాలలోని కాంగ్రెస్ సీనియర్ నేత తాటిపర్తి జీవన్‌రెడ్డి నివాసానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు సుదీర్ఘంగా సమావేశమై ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. గత కొంతకాలంగా సొంత పార్టీ తీరుపై అసంతృప్తితో ఉన్న జీవన్‌రెడ్డిని, కేటీఆర్ అధికారికంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించినట్లు తెలుస్తోంది.ముఖ్యంగా జిల్లా రాజకీయాలు, పార్టీలో సీనియర్లకు జరుగుతున్న అవమానాలపై ఈ సమావేశంలో చర్చకు వచ్చినట్లు సమాచారం. నియోజకవర్గ అభివృద్ధికి, సీనియర్ నేతల గౌరవానికి తమ పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని కేటీఆర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది

# జీవన్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అసహనం

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 09 ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీకి కొన్నిరోజుల క్రితం రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డిపై ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. ముఖ్యమంత్రిపై విమర్శలు జీవన్ రెడ్డికి సరికాదని అన్నారు. ఎమ్మెల్యేలందరూ కలిసి ఆయనను ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ఇప్పుడు చేపడుతున్న పద్ధతికి తాము వ్యతిరేకమని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జనాభా ఆధారంగా పునర్విభజన చేస్తే దక్షిణ భారతదేశం నష్టపోతుందని అన్నారు. దక్షిణ భారతదేశానికి అన్యాయం జరగకూడదనే తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వేర్వేరు కాదని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఈ రెండు పార్టీలు కలిసిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై చేస్తున్న విమర్శలకు ఆధారాలు ఉంటే హరీశ్ రావు చూపించాలని డిమాండ్ చేశారు. తాము చర్చకు సిద్ధమని సవాల్ చేశారు.

# హిందూ ఐక్యతకు వేదికగా గిద్దె పెరుమాండ్ల మహాసమ్మేళనం

**- 17న కోతి రాంపూర్‌లో నిర్వహణ పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ**

మేకార్తి దినపత్రిక,




నగరంలోని కోతి రాంపూర్ గిద్దె పెరుమాండ్ల దేవాలయం ఆవరణలో ఈ నెల 17న జరగనున్న గిద్దె పెరుమాండ్ల మహా హిందూ సమ్మేళనం ఏర్పాట్లు వేగం పుంజుకున్నాయి. ఈ నేపథ్యంలో కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలు, కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. హిందూ సమ్మేళన సమితి అధ్యక్షుడు మిర్యాల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బస్తీ ప్రముఖులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఆవిష్కరణకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గిద్దె పెరుమాండ్ల స్వామి ఆశీస్సులు కోరారు.అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ కోతి రాంపూర్, కట్టరాంపూర్, పోచమ్మవాడ, అల్కాపూర్ కాలనీ ప్రాంతాల నుంచి హిందూ బంధువులు భారీగా హాజరై సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమాజంలో కులాల పేరుతో విభజన పెరుగుతున్న నేపథ్యంలో హిందువులు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, జాతీయ భావం, దేశభక్తి పెంపొందించుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధితోనే సంప్రదాయాలు, సంస్కృతులు నిలుస్తాయని పేర్కొన్నారు.విదేశీ ప్రభావాలను గుర్తించి సమాజాన్ని కాపాడేందుకు ఐక్యతే మార్గమని, ఈ సమ్మేళనం ద్వారా హిందువుల మధ్య ఏకత్వ భావనను బలపరచడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు

**- డా.పెసర్ విజయచందర్ రెడ్డి**
**- డా.పగడాల కాళీ ప్రసాద్**
**- డా.సిరంగి సంతోష్ కుమార్**

మేకార్తి దినపత్రిక,



బుధవారం ఊరుగొండలోని ఆర్కే కన్వెన్షన్‌లో బీజేపీ దామెర మండల ఉపాధ్యక్షులు దామసాని మనోజ్ రెడ్డి చెల్లెలు సుప్రీత రెడ్డి -- శివ ప్రసాద్ రెడ్డి వివాహ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ శుభ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ డాక్టర్ పెసర్ విజయచందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.పి జయంత్ లాల్, దేవనూరి మేఘనాథ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పవుడాల మధుకర్,పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్,కౌన్సిలర్లు కుక్కల విజయ్,బెజ్జంకి పూర్ణచారి, మండల ప్రధాన కార్యదర్శి గండు ముఖేష్,నాయకులు జంగిలి నాగరాజు,గన్ను సతీష్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు గోగుల సమ్మిరెడ్డి రెడ్డి, గండు పరశురాం, పెరుక శ్రీనివాస్, మండల సోషల్ మీడియా ఇన్ఛార్జ్ ముత్యాల రాజశేఖర్, కోరుకోప్పల ప్రశాంత్, చిట్ల సదానందం, బూత్ అధ్యక్షులు నూకల రవీందర్, గండు అన్వేష్, సాంబారి విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.విజయ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- బీజేపీ నాయకుల ఉత్సాహాభరిత సంబరాలు**




మేకార్తి దినపత్రిక,

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ విజయ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు దామెర మండలంలో ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి.దామెర మండల కేంద్రం దుర్గంపేటలోని ఎన్ఎస్ఆర్ హోటల్‌లో జరిగిన ఈ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మండల అధ్యక్షులు వేల్పుల రాజకుమార్ స్వయంగా ముందుండి డాక్టర్ విజయ చందర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయించి వేడుకలను మరింత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పవుడాల మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి గండు ముఖేష్, శక్తి కేంద్ర ఇన్చార్జి గండు పరశురాం, బూత్ అధ్యక్షులు గండు అన్వేష్, నాయకులు కోరుకొప్పుల ప్రశాంత్, ఇంజపూరి రవి కిరణ్, గడ్డం కార్తీక్, సాంబారి విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ విజయ చందర్ రెడ్డి పార్టీ బలోపేతానికి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షించారు.అంతేకాకుండా, డాక్టర్ విజయ చందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలు, విజయవంతమైన రాజకీయ భవిష్యత్తు కలగాలని హృదయపూర్వకంగా కోరుకున్నారు.

# దిశా సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష

**- ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘు రామ్ రెడ్డి**
**- తాగునీరు, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**
**- మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్**




మేకార్తి దినపత్రిక,

కొత్తగూడెం :జిల్లాలో దిశా సర్వసభ్య సమావేశం బుధవారం జిల్లా కేంద్ర ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి అధ్యక్షత వహించారు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కో-చైర్మన్‌గా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, దిశా కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశంలో గత దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతి సమగ్రంగా సమీక్షించబడింది. ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి జిల్లా అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని, ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పనుల పురోగతిని నివేదికల రూపంలో ఎప్పటికప్పుడు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి, గత నిర్ణయాలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టంగా సూచించారు.ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం లో భాగంగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తుందని, ఇప్పుడు కేవలం 60 శాతం మాత్రమే ఇచ్చే విధంగా మార్పు వచ్చి, మిగిలిన 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. అదేవిధంగా గృహ నిర్మాణ శాఖలో అనేక మార్పులు రావడం వలన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో సమస్యలు తలెత్తుతున్నాయని, ఈ సమస్యల పరిష్కారం కోసం సమగ్ర చర్చ జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకమని, ప్రతి పథకం లక్ష్యాలకు అనుగుణంగా లబ్ధిదారులకు సమయానికి ప్రయోజనాలు చేరేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.మణుగూరు, ఇల్లందు, భద్రాచలం, కొత్తగూడెం తదితర ప్రాంతాల ప్రభుత్వ ఆసుపత్రుల పరిశుభ్రత, ఆహార నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, అంబులెన్స్, డయాలసిస్ సేవల విస్తరణ, సికిల్ సెల్ అనీమియా, హెచ్‌పీవీ వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమాలపై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి అని సూచించారు. మిషన్ భగీరథ, అమృత్ పథకాల కింద తాగునీటి సరఫరా పైప్‌లైన్‌లీకేజీలను తొలగించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలలో త్రాగునీటి సరఫరా పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు.జాతీయ రహదారులు, ఆర్ & బి, విద్యుత్ శాఖల పనుల ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఐటీడీఏ నిధులతో చేపట్టిన పనులలో ఆలస్యానికి కారణాలను వివరించాలని అధికారులు నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్రంగా చర్చించి, అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, మారుమూల ప్రాంతాల వరకు త్రాగునీటి సరఫరా కల్పించాలని, ఆసుపత్రుల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయడం కోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దిశా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రాధాన్యతగా తీసుకుని వాటి అమలును వేగవంతం చేయాలని, ప్రతి శాఖ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో చేరేలా పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని, పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.శాసన సభ్యులు తమ నియోజకవర్గ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై అధికారులు సమగ్ర వివరణ ఇవ్వాలని కోరారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తదితరులు తమ నియోజకవర్గాల్లో పథకాల అమలు స్థితిగతులపై అధికారుల నుంచి సవివర నివేదికలు కోరారు.ఈ సమావేశంలో ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, అశ్వరావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ శశికళ, డి ఆర్ డి ఓ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, దిశా కమిటీ సభ్యులు బుర్ర సురేష్, యేసుమని, స్వర్ణ జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నాటికి తొలి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

మేకార్తి దినపత్రిక,





భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి పనుల పురోగతిపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆర్కిటెక్ట్ కృష్ణమూర్తి కలిసి బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, దేవస్థానం ఈవో దామోదర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులను చేపడుతోందని తెలిపారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు.మూడు దశలలో చేపట్టనున్న ఈ ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా మొదటి దశ పనులను గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేసే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేసి, వచ్చే వారంలోనే నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అభివృద్ధి పనుల ప్రారంభానికి ముందు నిత్యకళ్యాణ మండపం, దాసాంజనేయస్వామి మండపం, చిత్రకూట మండపం, దేవస్థానం కార్యాలయం, తూర్పు ప్రసాద కౌంటర్లు, మ్యూజియం, అద్దాల మండపం వంటి నిర్మాణాలను తొలగించాల్సి ఉండటంతో పాటు, ఆలయ నిత్య కార్యక్రమాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ భవనాల ఏర్పాటును వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.పనులకు అవసరమైన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, నిర్దేశిత కాలవ్యవధిలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆలయ అభివృద్ధి పనులతో పాటు గోదావరి పుష్కరాల నిర్వహణకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చుతూ, పుష్కర ఘాట్ల నిర్మాణం వంటి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ దేవస్థానం ఆలయ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని, ఇందుకోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమిస్తామని కలెక్టర్ వెల్లడించారు.అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పనుల అమలులో ఎటువంటి ఆలస్యానికి తావు లేకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనుల పురోగతిలో ఎక్కడైనా ఆలస్యం తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు.అదేవిధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకొని, పనులను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశం లో ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వరావు, దేవస్థానం డి ఈ రవీంద్రనాథ్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధారి ఎస్సై ఆంజనేయులు బదిలీ బాధాకరం..

**- ఎస్సై ఆంజనేయులు సేవలు మరువలేనిది**

మేకార్తి దినపత్రిక,




కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలోని గాంధారి ఎస్సై ఆంజనేయులు బదిలీ బాధాకరమని గాంధారి మండల ప్రజలు అభిప్రాయపడ్డారు గాంధారి మండల ఎస్సైగా రెండు సంవత్సరాలుగా పనిచేశాడు ఈయనను పిట్లం ఎస్సైగా బదిలీ చేశారు.గాంధారి ఎస్సైగా ఆంజనేయులు పని చేసినప్పుడు అందరికీ ఆదర్శవంతముగా పనిచేశాడు ఫ్రెండ్లీ పోలీస్ గా బాధ్యతలు చేపట్టి అనంతరం గాంధారి ఎస్సై ఆంజనేయులు బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు ప్రశాంత వాతావరణ నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించిన గాంధారి ఎస్సై ఆంజనేయులు బదిలీ కావడం పట్ల గాంధారి మండల ప్రజలు తమ బాధ వ్యక్తం చేస్తున్నారు గాంధారి ఎస్సైగా గా పని చేసిన గాంధారి ఎస్సై ఆంజనేయులు బదిలీ కావడం నమ్మబుద్ధి కావడం ఎక్కడున్న మంచి పదోన్నతి పొంది సీఐ గా మా ముందుకు రావాలని ఆశిస్తున్నామని గాంధారి మండల ప్రజలు పేర్కొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com